58)శంకరాభరణం

ప|| తినరాని కొనరాని దేవలోకపుబండు | మనసున దలచితే మరగించే పండు ||

చ|| పంటకెక్కి పాలవెల్లి బండిన పాలపండు | తొంటి గొల్లెతల మోవి దొండపండు |
అంటుకొన్న మేనిచాయ అల్లు నేరేడుబండు | ముంటి సింహపుగోళ్ళ ముండ్లపండు ||

చ|| ఇచ్చల వేదశాస్త్రాలు దెచ్చినపేరీతపండు | తచ్చిన దైత్యమారి దేవదారుబండు |
పచ్చిదేర మెరసిన బండి గురువిందపండు | యిచ్చవలెనన్న వారియింట నంటిపండు ||

చ|| తెమ్మగా మునులపాలి తియ్యని చింతపండు | తిమ్మల సిరివలపు దేనెపండు |
యిమ్ముల శ్రీవేంకటాద్రి నింటినింట ముంగిటిపండు | కొమ్మల పదారువేల గొప్ప మామిడిపండు ||